## స్వాతి నక్షత్రము

స్వాతి నక్షత్రము 4 పాదములు తులా రాశి యందు 6 భాగాల 40 లిప్తల నుంచి 20 భాగాల వరకు ఉండును.

మొదటిపాదము 6. 40 నుంచి 10. 00 - రూ

రెండవ పాదము 10. 00 నుంచి 13. 20 - రే

మూడవ పాదము 13. 20 నుంచి 16. 40 - రో

నాలుగవ పాదము 16. 40 నుంచి 20. 00 - తా

1. జనకాల దశాధిపతి : రాహు దశ 18 సంవత్సరములు
2. నక్షత్ర రాష్యాధిపతి : శుక్రుడు
3. నాడి : అంత్య నాడి
4. గణము : దేవ గణము
5. యోని : మహిష
6. రజ్జు : కంఠం
7. నక్షత్రము: సవ్య
8. జాతి : స్త్రీ
9. ప్రవృత్తి : తామస
10. స్థితి: శ్లేష్మ
11. జపసంఖ్య : 18, 000
12. నవధాన్యములు: మినుములు
13. నక్షత్రాధిపతి: వాయువు
14. ముఖము: తిరో
15. ఇష్టదేవత: సుబ్రహ్మణ్య స్వామి, దుర్గా దేవి
16. అదృష్ట నక్షత్రము: పునర్వసు
17. వ్యతిరేక నక్షత్రము: కృత్తిక
18. వేద నక్షత్రములు: రోహిణి, ఉత్తరాషాడ
19. దరించ వలసిన దైవాంశ రుద్రాక్ష : అష్టముఖి



sakalapoojalu

20. వృక్షము: మద్ది
21. పక్షి: నెమలి
22. అదృష్ట దిశ : పడమర
23. అదృష్ట వారము: బుధవారము
24. అదృష్ట రంగు: నారింజ రంగు
25. ఉంగరపు రాయి : పచ్చ
26. వర్ణము: శూద్ర
27. అనుకూల నక్షత్రములు: భరణి, పునర్వసు, ఆహ్లే ,శుబ్బ, విశాఖ, పూర్వాషాడ, రేవతి
28. ప్రతికూల నక్షత్రము: కృత్తిక, రోహిణి, ఉత్తర, హస్త, అనూరాధ మూల, ఉత్తరాషాడ, శ్రవణము

## స్వాతి నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు, స్వభావములు

ఏ పాదమందు ఏ శిశువు జన్మించినను దోషము లేదు, శుభము. స్వాతి నక్షత్రము నందు జన్మించిన వారు దయాహృదయము, మరియు మధురమైన వాక్కు గలవారు, దాన ధర్మ గుణములు ఉండును, సందిగ్ధమైన మనసు గలవారు, భార్య యందు అనురాగము ఎక్కువ, పిల్లల యందు ప్రేమానురాగములు అధికము, అనేక అవకాశముల కొరకు నిరీక్షణ చేయవలసి వచ్చును, పురాణ, శాస్త్ర విషయము లందు ఆసక్తి యెక్కువ. స్వబుద్ధితో వ్యావహరించెదరు , మేదావులైనను మొండితనము ఎక్కువ, సుతి మెత్తని స్వభావము కలవారై తమ ఆలోచనలను మార్చుకొనరు, సేవకుల వలన బాధలుండును , అనవసరముగా ఇతరుల ఆగ్రహమునకు గురి అగుదురు, పిత్రార్జితము వృధా గావింతురు , పలువురితో సహకరించి వ్యవహరింప గల సమర్ధులు. పరమాత్మ ధ్యానాదులందు , మంత్రం తంత్ర విద్యలందు ప్రీతి. ఈ నక్షత్రంలో జన్మించిన వాళ్ళు రాహుప్రభావంతో కల్పనా శక్తి శుక్రప్రభావంతో సౌందర్యారాధనా శక్తి కలిగి కళారంగంలో ప్రభావం చూపగలిగి ఉంటారు. స్వాతి నక్షత్రజాతకులు శాస్త్రజ్ఞులుగా మేధా సంపత్తిని కలిగి ఉంటారు. వీరు శాస్త్రజ్ఞులుగా, అధికారులుగా, మేధావులుగా రాణిస్తా రు స్వాతినక్షత్రం దేవగణం కనుక ధార్మికత, సాత్విక గుణం కలిగి ప్రవర్తిస్తా రు శుక్రుడి ప్రభావం కారణంగా కళలను ఆరాధిస్తా రు ఈ నక్షత్రజాతకులు చిన్న వయసులో దాదాపు 18 సంవత్సరాలు కొన్ని సమస్యలను ఎదుర్కొన్నా యుక్తవయసులో మంచి అభివృద్ధి ని సాధిస్తా రు కష్ట కాలపరిమితి నక్షత్రపాదాలను అనుసరించి తగ్గు తూ ఉంటుంది. బాల్యంలో విద్యాభ్యాసానికి కొన్ని ఆటంకాలు

ఎదురైనా పట్టుదల వహిస్తే మంచి ఫలితాలు సాధించ వచ్చు. యుక్తవయసులో గురుదశ వస్తుంది కనుక ఆర్ధికంగా సామాజికంగా మంచి అభివృద్ధి కలిగి సాధిస్తారు శని ఈ రాశిలో ఉచ్ఛ స్థితిని పొందుతాడు కనుక, గోచార రీత్యా శని నాలుగు, అయిదు స్థానాల ఆధిపత్యం కారణంగా శని దశ వీరికి యోగిస్తుంది బుధుడికి ఇది మిత్రరాశి కనుక, గోచార రీత్యా బుధుడు నవమ స్థానాధిపత్యం వహించి యోగకారకుడౌతాడు కనుక బుధ దశ వీరికి యోగిస్తుంది శుక్ర, రాహువుల ప్రభావం చంద్రుడి శుక్రస్థాన స్థితికారణంగా, సాత్విక గుణం కారణంగా ఈ రాశి వారు కళారంగ ప్రవేశం చేస్తే సుస్థిరతను సాధించి రాణించే అవకాశాలు ఎక్కువ. బాహ్యంగానూ, గుప్తంగానూ శత్రువులు ఉంటారు. బాహ్యాకర్షణ, అంతర్గత ఆకర్షణ కలిగి ఉంటారు. మార్గదర్శకమైన నడవడి కలిగిఉంటారు. కళాత్మకమైన వస్తు సేకరణ చేస్తారు ఈతరుల అసూయకు లోను ఔతారు. అకారణమైన నిందకు గురి ఔతారు. ఒక వైపు వాదనలు విని ఏక పక్ష నిర్ణయాలు తీకునే కారణంగా అనేకులను దూరం చేసుకుంటారు. దాని వలన కొంత నష్టపోతారు. నిర్ణయాలు తీసుకునే విషయంలో సమాజాన్ని పట్టించుకోరు సరి అయిన నిర్ణయాలు తీసుకోని కారణంగా కొన్ని సమస్యలు ఎదుర్కొన్నా అభివృద్ధి మాత్రం కుంటు పడదు. దాతృత్వం ప్రోత్సహిస్తారు కాని దానగుణం తక్కువ. ధనం పొదుపుగా ఖర్చు చేస్తారు జల కారకుడైన శుక్రుడి ప్రభావితం వీరికి విదేశీ యానం, విదేశీ ధనార్జన కలిగిస్తుంది వివాహ విషయమందు వధూవరులకు స్వాతి ఏక నక్షత్రమైన మధ్యమము, ఈ నక్షత్రమునకు అంగారక దోశము లేదు, స్వాతి నక్షత్ర మందు జన్మించిన స్త్రీకి రోహిణి, ఉత్తరాషాడ  యందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు.

Sakalapoojalu